

కాప్రా ఈద్గా మైదానంలో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



భారీగా హాజరైన ముస్లిం మైనారిటీ సోదర, సోదరీమణులు

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

- ముస్లిం మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట..
- ఆత్మీయ సమ్మేళనంలో ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, అక్టోబర్ 8: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రయోజనాలు కాపాడేది సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు చేపట్టిందని, రాబోయే ఎన్నికల్లో పార్టీని భారీ మెజారిటీతో మూడవసారి గెలిపించాలని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా ఈద్గామైదానంలో ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు, కాప్రా ఈద్గాకమిటీ చైర్మన్ ఎంకే బద్రుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మైనారిటీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో చేపట్టారని అన్నారు. అన్నిమతాలను సమానంగా చూస్తారని, శాంతి భద్రతలను కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి మించిన ప్రభు త్వం మరొకటిలేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగించే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొకసారి రాబో యే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సభకు హాజరైన ముస్లిం మై నారిటీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బద్రుద్దీన్ మాట్లాడుతూ ..స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనారిటీలు పేదలుగానే కొనసాగారని, వారిని ఓటు బ్యాంకుగానే కాంగ్రెస్‌పార్టీ చూసిందని అన్నారు. ముస్లిం మైనారిటీలు విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని అన్నారు. ఎన్నో పథకాల ద్వారా ముస్లింలకు రుణాలు, ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనాలు సమకూరాయని, రాబోయే ఎన్నికల్లో ఉప్పల్‌తో పాటు, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బండారి నీలంరెడ్డి, వంశరాజ్ మల్లేశ్, తాజుద్దీన్, రహీం, సలీం, రఫీక్, అహ్మద్, గౌస్, అలీ, మతపెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.



## మంత్రి తలసానిని కలిసిన బండారి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కలిశారు. ఈ మేరకు హబ్సిగూడ పరిధిలోని ఓయూ క్యాంపస్‌లోని 3, 4, 5 బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు గంధం నాగేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షుడు డా.బీవీ.చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, ఉపేందర్, లక్ష్మీనారాయణ, మనోహర్, శంకర్, బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు. *– ఉప్పల్, అక్టోబర్ 8*

## అభివృద్ధి పనులు అడ్డుకోవడం సరికాదు

**బీజేపీ కాంట్రాక్టర్‌తోనే పనులు ఆలస్యం**

**కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్**



కాలనీవాసులకు లక్ష రూపాయలను అందజేస్తున్న కార్పొరేటర్

ఉప్పల్, అక్టోబర్ 8 : అభివృద్ధి పనులను అడ్డుకోవడం, ప్రజాప్రతినిధులపై దురుసు ప్రవర్తన సరికాదని నాచారం డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. అభివృద్ధికి సహకరించని పార్టీలకు ప్రజలే బుద్ధిచెపుతారన్నారు. ఆదివారం నాచారం రాఘవేంద్రనగర్‌లో అభివృద్ధి పనుల సందర్భంగా బీజేపీ నేతల తీరుపై కాలనీవాసులు, కార్పొరేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీజేపీ కాంట్రాక్టర్‌తోనే పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికే ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాల్సిన నేతలే అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. నాచారానికి నాలుగున్నర సంవత్సరాలలో రెండున్నర లక్షలు మాత్రమే ఖర్చుపెట్టిన బీజేపీ మాజీ ఎమ్మెల్యేకు మాట్లాడే అర్హతలేదన్నారు. బీజేపీ నాయకుడే కాంట్రాక్టర్‌గా ఉన్నాడని, కావాలనే దురుద్దేశంతో పనులు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు ఆపారని , అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరని చెప్పారు. శాం తిగార్డెన్, అన్నపూర్ణకాలనీలో రెండు రోజుల్లో పనులు చేపట్టేలా బీజేపీ నేతలు చేస్తే తనవంతుగా లక్ష రూపాయలు ఇస్తానని, కాలనీవాసుల చేతికి అందించారు. దళితులను అవమానించిన బీజేపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సం దర్భంగా బీజేపీ నేతల తీరును కాలనీవాసులు ఖండించారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, సమీప కాలనీల అధ్యక్షులు, ప్రతినిధులు, దళిత నేతలు , నేతలు భూపాల్‌రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, కొరపాక అంజి, రామకృష్ణ, రాంచందర్, యాదగిరి, కట్ట బుచ్చన్న, టేకి రాజశేఖర్, దళిత నేతలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ సమస్యలు పరిష్కరిస్తా : బండారి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 8 : ఉప్పల్ భగాయత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగాయత్ సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడతామన్నారు. భగాయత్‌లోని సమస్యలు తనదృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీనివాసరావు, ప్రదీప్, ధీరజ్, శేఖర్‌రెడ్డి, సంగమేశ్వర్‌రావు, రంగ య్య, నవీన్, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవ్, ప్రసాద్, వినయ్‌సాగర్, రవీందర్, రాజు, అశోక్, నరసింహారెడ్డి, రాజేశ్, పవన్, సుధాకర్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.



## రజకుల సంక్షేమానికి కృషి..

రజకుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రామంతాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త బోరు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. రజకులకు ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లింగమయ్య, ప్రధాన కార్యదర్శి దానయ్య, నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, పాలకూర శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. *– రామంతాపూర్, అక్టోబర్ 8*

## వీరబ్రహేంద్రస్వామి దేవాలయ కార్యవర్గం..



రామంతాపూర్, అక్టోబర్ 8 : రామంతాపూర్ శ్రీనివాసపురం శ్రీవీరబ్రహేంద్రస్వామి దేవాలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం దేవాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరోజి రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా యాలాల వెంకటేశంచారి, కోశాధికారిగా వేములవాడ నర్సింహాచారి, కోరు కమిటీ సభ్యులుగా చింతోజు శ్రీనివాసచారి, శశిధర్ శిల్పి,భీమాచారి, ప్రభాకరచారి, భిక్షపతి చారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ.. దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అడ్డగుట్ట, అక్టోబర్ 8 : అడ్డగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. ఆదివారం అడ్డగుట్ట, తుకారాంగేట్, శాంతినగర్ ప్రాంతాల్లో సుమారు రూ. 18 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, అధికారులు, పార్టీశ్రేణులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.




## క్రికెట్ టోర్నమెంట్..

పీర్జాదిగూడ, చెన్నారెడ్డి ఎన్‌క్లేవ్‌లోని శ్రీసాయి ఆనందమయి, శ్రీ సాయి సౌఖ్య అపార్టుమెంట్‌వాసులకు ఆదివారం శ్రీసాయి హరిహర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హరిహర ప్రీమియర్ లీగ్ పేరుతో కాచవాని సింగారంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్మించారు. ఇందులో నాలుగు టీంలు పోటీపడగా హరిహర జాయింట్ టీం విజేత నిలువగా.. వారికి బిల్డర్ యాదవ్‌రెడ్డి ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదులు గౌడ్, రమేశ్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, భూపాల్ రాజు, సంతోశ్, విజేత టీం కెప్టెన్ ఫనీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన కల్పిస్తున్నాం

చర్లపల్లి, అక్టోబర్ 8 : రాజ్యాంగంలోని హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తాడూరి గగన్‌కుమార్, రహీం, శ్రీనివాస్, నర్సింహులు అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 71వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి అంబేద్కర్ కృషి చేశారని, విశ్వవిజ్ఞాని భారతరత్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నర్సింహాచారి, రవినాయక్, దయానంద్, నరేందర్‌రావు, నగేశ్, చందు, శేఖర్ పాల్గొన్నారు.